నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
31 జనవరి 2024
పేజీలు 8

**శ్రీని చందుపట్ల**

ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (టై) హైదరాబాద్ నూతన ప్రెసిడెంట్‌గా శ్రీని చందుపట్ల జనవరి 1న నియమితులయ్యారు. ఆయన టై కి 25వ ప్రెసిడెంట్. ప్రాంతీయ సంస్థలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే ఉద్దేశంతో టై ని 1992లో ఏర్పాటు చేశారు. శ్రీని మంజీర డిజిటల్ సిస్టమ్స్ కో-ఫౌండర్. టై వైస్ ప్రెసిడెంట్‌గా పగడాల కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రాజేశ్ ఎన్నికయ్యారు.

# భూగోళంపై లభించే వనరులు ఏ ఒక్కరి దోపిడీకి సరిపోవని అన్నది ఎవరు?

## పర్యావరణం, సుస్థిరాభివృద్ధి



1. **పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. సహజ వనరులను అందిస్తుంది
బి. సౌలభ్యాలనందిస్తుంది
సి. వ్యర్థాలను విలీనం చేసుకుంటుంది
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

2. **భూగోళంపై లభించే వనరులు జీవకోటి అవసరాలు తీర్చడానికి సరిపోతాయి. కానీ ఏ ఒక్కరి దోపిడీకి సరిపోవని అన్నది ఎవరు?**
1) మార్క్ ట్వేయిన్ 2) కెన్నెత్ బౌల్డింగ్
3) మహాత్మాగాంధీ 4) విలియం రీస్

3. **భవిష్యత్తు తరాల వారి సొంత అవసరాలను తీర్చుకునే సమర్థత విషయంలో రాజీపడకుండా ప్రస్తుత అవసరాలను తీర్చే అభివృద్ధిని ఏమంటారు?**
1) అసమ్మిళిత (ప్రత్యేకాభివృద్ధి)
2) సామాజిక న్యాయంతో కూడిన వృద్ధి
3) సమ్మిళిత వృద్ధి 4) సుస్థిరాభివృద్ధి

4. **బ్రంట్‌లాండ్ కమిషన్‌గా పిలిచే పర్యావరణం, అభివృద్ధిపై ప్రపంచ కమిషన్ నివేదిక ఎప్పుడు ప్రచురించారు?**
1) 1987 2) 1991
3) 2000 4) 1997

5. **జీవ వైవిధ్య చట్టం (బయాలాజికల్ డైవర్సిటీ యాక్ట్)ను భారత ప్రభుత్వం ఎప్పుడు ఆమోదించింది?**
1) 2002 2) 2001
3) 2003 4) 1999

6. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. సహస్రాభివృద్ధి లక్ష్యాల (మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్) సంఖ్య- 8. ఈ లక్ష్యాలను సాధించడానికి నిర్దేశించిన కాలవ్యవధి 2000-2015
బి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్-ఎస్‌డీజీ) సంఖ్య- 17. ఈ లక్ష్యాలను సాధించడానికి నిర్దేశించిన కాలవ్యవధి 2016-30
సి. బ్రంట్‌లాండ్ కమిషన్‌కు మరొక పేరు వరల్డ్ కమిషన్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ (డబ్ల్యూసీఈడీ)
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

7. **సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచిక 2023లో భారతదేశం ర్యాంక్ ఎంత?**
1) 110 2) 111 3) 112 4) 113

8. **కింది సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో లింగ సమానత్వ సాధనకు సంబంధించింది?**
1) ఎస్‌డీజీ-5 2) ఎస్‌డీజీ-1
3) ఎస్‌డీజీ-17 4) ఎస్‌డీజీ-15

9. **కింది వాటిలో భారతదేశ మొదటి ప్రధాన పర్యావరణ సంబంధ చట్టంగా పరిగణిస్తారు?**
1) గాలి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
2) జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం
3) జల (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
4) జీవవైవిధ్య చట్టం

10. **పర్యావరణ కాలుష్యానికి దోహదపడే పదార్థాలను క్షీణింపజేయడానికి సూక్ష్మజీవులను ఉపయోగించే ప్రక్రియను (ఉదా: చమురు చిందటం) ఏ విధంగా పిలుస్తారు?**
1) జీవ చికిత్స/ బయో రెమిడియేషన్
2) జీవ ప్రక్రియ/ బయోప్రాస్పెక్టింగ్
3) జన్యు చికిత్స/ జెనెథెరపీ
4) ప్రొటిమ్ టెక్నిక్

11. **ప్రకటన-1: క్లోరోఫ్లోరో కార్బన్ల (సీఎఫ్‌సీ) వంటి మానవ నిర్మిత రసాయనాల వల్ల ఓజోన్ క్షీణత ఏర్పడుతుంది**
**ప్రకటన-2: ఓజోన్ క్షీణత మానవులు నివసించే దిగువ వాతావరణంలో మాత్రమే సంభవిస్తుంది**
1) ప్రకటన-1 సరైనది
2) రెండు ప్రకటనలు సరైనవి
3) ప్రకటన-2 సరైనది
4) ఏదీ సరైనది కాదు

12. **కింది వాటిలో వాయు కాలుష్యానికి ప్రధాన మూలం?**
1) వ్యవసాయ కార్యకలాపాలు
2) ఆహార పదార్థాలు
3) పారిశ్రామిక ఉద్గారాలు
4) ఇంటి వంట

13. **2030 నాటికి ప్రపంచ మీథేన్ ఉద్గారాలను 45 శాతం తగ్గించాలని ఇటీవల సిఫారసు చేసిన అంతర్జాతీయ సంస్థ ఏది?**
1) ఐక్యరాజ్యసమితి
2) ప్రపంచ ఆరోగ్య సంస్థ
3) అంతర్జాతీయ ద్రవ్యనిధి
4) ప్రపంచ వాతావరణ సంస్థ

14. **పర్యావరణానికి సంబంధించి సరైనవి?**
ఎ. పర్యావరణ (పరిరక్షణ) చట్టం- 1980
బి. జీవవైవిధ్య చట్టం- 2001
1) ఎ, బి సరికావు 2) ఎ, బి సరైనవి
3) ఎ సరైనది 4) బి సరైనది

15. **కింది వాటిలో సరైనవి?**
ఎ. సేంద్రియ వ్యవసాయ విధాన పితామహుడిగా సర్ ఆల్బర్ట్ హెరీవార్డ్‌ను గుర్తించారు
బి. భారతదేశంలో సేంద్రియ వ్యవసాయ విధానాన్ని మొదటిసారిగా ప్రవేశ పెట్టిన రాష్ట్రం- సిక్కిం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

16. **దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ ఫామింగ్ పరిశోధన కార్యాలయం ఎక్కడ ఉంది?**
1) గాజియాబాద్ 2) గోరఖ్‌పూర్
3) హైదరాబాద్ 4) పాలక్కడ్

17. **సుస్థిరాభివృద్ధికి సంబంధించి అంతర్జాతీయంగా ప్రారంభించిన కార్యక్రమాలను వరుస క్రమంలో (కాలక్రమానుసారంగా) అమర్చండి?**
ఎ. బ్రంట్‌లాండ్ కమిషన్
బి. స్టాక్ హోమ్ కాన్ఫరెన్స్
సి. యూఎన్ డెకేడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్
డి. రియో +20 లేదా రియో ఎర్త్ సమ్మిట్ (ధరిత్రి సదస్సు)
1) బి, ఎ, సి, డి 2) బి, సి, డి, ఎ
3) సి, ఎ, బి, డి 4) బి, డి, ఎ, సి

18. **గ్లోబల్ వార్మింగ్‌కు ఒక కారణం?**
1) గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువ కావడం
2) గాలిలో నత్రజని ఎక్కువ కావడం
3) గాలిలో నీటి ఆవిరి ఎక్కువ కావడం
4) గాలిలో హైడ్రోజన్ ఎక్కువ కావడం

19. **సైలెంట్ స్ప్రింగ్ గ్రంథ రచయిత ఎవరు?**
1) రాచెల్ కార్సన్ 2) పాల్ ఎల్‌రిచ్
3) డబ్ల్యూడబ్ల్యూ రోస్టో
4) కెన్నెత్ బౌల్డింగ్

20. **టీఎస్‌ఆర్ సుబ్రమణియన్ కమిటీ (2014) కింది వాటిలో దేనికి సంబంధించింది?**
1) పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం
2) ముస్లిం వివాహ చట్టం రద్దు
3) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం
4) అంతర్గత, బాహ్య ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశ ప్రయత్నాలు

21. **ఓజోన్ పొరకు సంబంధించి సరైనవి ఏవి?**
ఎ. ఒక ఓజోన్ అణువు మూడు ఆక్సిజన్ పరమాణువులను కలిగి ఉంటుంది
బి. ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే అతి నీలలోహిత (యూవీ) కిరణాల నుంచి భూమి ఉపరితలాన్ని కాపాడుతుంది
సి. క్లోరోఫ్లోరో కార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతాయి
1) ఎ, బి 2) బి, సి
3) బి 4) ఎ, బి, సి

22. **పర్యావరణ దినోత్సవాలు, రోజులను జతపర్చండి?**
ఎ. ప్రపంచ ఓజోన్ దినోత్సవం 1. సెప్టెంబర్ 16
బి. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం 2. ఏప్రిల్ 22
సి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 3. జూన్ 5
డి. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 4. మార్చి 22
1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

23. **కింది వాటిలో ఏ రెండు ప్రకటనలు నీటి కాలుష్యం, దాని నియంత్రణను కచ్చితంగా సూచిస్తున్నాయి?**
ప్రకటన-1: పర్యావరణ వ్యవస్థలకు, మానవ ఆరోగ్యానికి హాని కలిగించే హానికరమైన పదార్థాలను నీటి వనరుల్లోకి విడుదల చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుంది
ప్రకటన-2: నీటి కాలుష్య నియంత్రణలో మురుగు నీటి శుద్ధి, పారిశ్రామిక, వ్యవసాయ పద్ధతులను నియంత్రించడం వంటి చర్యలను అమలు చేయడం ఉంటుంది
1) పై రెండు ప్రకటనలు అవాస్తవం
2) ప్రకటన-2 అవాస్తవం
3) ప్రకటన-1 అవాస్తవం
4) పై రెండు ప్రకటనలు వాస్తవాలు

24. **2009 కొపెన్‌హెగెన్ శిఖరాగ్ర సమావేశానికి సంబంధించి సరైన ప్రతిపాదనను ఎంచుకోండి?**
1) పర్యావరణ పరిరక్షణతో జత కలిసినప్పుడే దీర్ఘకాలిక ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించింది
2) ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచే వాయువుల ఉద్గారాలను తగ్గించే ఉద్దేశం
3) ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామీకరణ కంటే ముందు 2 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే తక్కువలో ఉంచడం ఉద్దేశం
4) ఓజోన్‌ను తగ్గించే పదార్థాల తయారీని క్రమంగా తగ్గిస్తూ ఓజోన్ పొరను సంరక్షించే ఉద్దేశం

25. **ప్రకటన-1: సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత వికిరణాల నుంచి జీవులను రక్షించడానికి ఓజోన్ పొర అవసరం**
**ప్రకటన-2:** మాంట్రియల్ ప్రొటోకాల్ అనే అంతర్జాతీయ ఒప్పందం ఓజోన్ క్షీణింపజేసే పదార్థాల ఉత్పత్తిని దశలవారీగా తగ్గించడంలో విజయవంతమైంది
1) ప్రకటన-1 సరైనది
2) ప్రకటన-2 సరైనది
3) రెండు ప్రకటనలు సరైనవే
4) రెండు ప్రకటనలూ సరికావు

26. **సహజ పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపే అధికరణ ఏది?**
1) 51(ఎ) 2) 51(ఎఫ్)
3) 51(జి) 4) 51(ఐ)

27. **భూగోళంపై ఉన్న వన్యప్రాణుల పరిమాణాన్ని, వృద్ధిని గురించి తెలియజేసే సూచిక ఏది?**
1) లివింగ్ ప్లానెట్ ఇండెక్స్
2) ఎకోలాజికల్ ఫూట్ ప్రింట్
3) బయాలాజికల్ ఓవర్ డ్రాఫ్ట్
4) హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్

28. **మురికి నీటిలో, కలుషితమైన జలాల్లో చేపలు చనిపోవడానికి కారణం ఏమిటి?**
1) దుర్వాసన 2) $O_2$లో తగ్గుదల
3) వ్యాధి జనకాలు
4) బురదలో మొప్పలు ఇబ్బంది పెట్టడం

29. **బయోడీజిల్‌ను ఏ మొక్కల గింజల నుంచి సేకరిస్తున్నారు?**
ఎ. జట్రోప బి. కానుగ
సి. వేప డి. చెరకు
1) సి, డి 2) ఎ, డి
3) బి, సి 4) ఎ, బి

30. **సుస్థిర ఆర్థిక శ్రేయస్సు సూచిక భావన ఎవరు రూపొందించారు?**
1) అమర్త్యసేన్
2) విలియం నోర్డాస్ అండ్ జేమ్స్ టోబిన్
3) రోఫీ హుంటింగ్
4) లాన్ అండ్ సాండర్స్

31. **అటవీ ప్రాంత విస్తరణ ఆవశ్యకత ఏమిటి?**
1) వరదల చెడు ప్రభావాలను తగ్గించడం, భూసార వినాశనాన్ని ఆపడం
2) పారిశ్రామిక ప్రగతి
3) సాగు చేయని భూమిని మెరుగుపరచడం
4) బంజరు భూముల అభివృద్ధి

32. **భారతదేశంలో భూసారం వినాశం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ప్రధాన చర్య ఏమిటి?**
1) నీటిని ఉచితంగా, నిరంతరంగా వినియోగించడానికి అనుమతి ఇవ్వడం
2) కొండ ప్రాంతాల్లో అటవీ విస్తరణ, పచ్చిక మైదానాల అభివృద్ధి పథకాల అమలు
3) వ్యవసాయంలో అధిక ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం
4) భూమిలోని నీటి వాడకాన్ని నిరుత్సాహపరచడం

33. **2002 ఏప్రిల్‌లో ఆమోదించి అమలుపరిచిన 'జాతీయ నీటి విధానం' కింది వేటిపై దృష్టి సారించింది?**
ఎ. నీటికి సంబంధించి పరిమాణం, నాణ్యత అంశాలు
బి. నీటి అవుట్‌సోర్స్, గొట్టపు బావుల అభివృద్ధి
సి. నీటి అభివృద్ధి, నిర్వహణ
డి. నీటికి సంబంధించిన పర్యావరణ అంశాలు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, బి, డి

34. **జాతీయ అటవీ విధానం-1988లోని ప్రధాన అంశాలు కింది వాటిలో ఏవి?**
ఎ. అడవుల సంరక్షణ మాత్రమే
బి. అడవులను ఉపయోగించుకోవడం మాత్రమే
సి. అడవుల అభివృద్ధి మాత్రమే
డి. అడవుల పునరుద్ధరణ మాత్రమే
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

35. **కింది వాటిలో సుస్థిరమైన అభివృద్ధిని తెలిపేది ఏమిటి?**
1) పర్యావరణాన్ని దెబ్బతీయని విధంగా దీర్ఘకాలిక అభివృద్ధి జరగడం
2) వృద్ధి దృష్టి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం
3) డిమాండ్, సప్లయ్ శక్తుల ఆధారంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం
4) సాధారణ ధరల స్థాయిలో పెరుగుదల వల్ల స్థూల దేశీయోత్పత్తి పెరగడం

36. **భారతదేశంలో భూమి వినాశన సాంద్రత?**
1) తగ్గింది
2) పెరిగింది
3) అల్పస్థాయిలో ఉంది
4) నిలకడగా ఉంది

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-4, | 4-1, |
| 5-1, | 6-4, | 7-3, | 8-1, |
| 9-3, | 10-1, | 11-1, | 12-3, |
| 13-1, | 14-1, | 15-3, | 16-1, |
| 17-1, | 18-1, | 19-1, | 20-1, |
| 21-4, | 22-4, | 23-4, | 24-2, |
| 25-3, | 26-3, | 27-1, | 28-2, |
| 29-4, | 30-2, | 31-1, | 32-2, |
| 33-3, | 34-3, | 35-1, | 36-2. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

